

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 284 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 11, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఎరువుల కష్టాలు ఎంతకాలం





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- పస్తులు ఉంటున్న రైతులు
- పట్టింపు లేని ప్రభుత్వాలు
- నిద్రాహారాలు మాని జాగారాలు చేస్తున్న రైతులు
- పేద రైతులంటే గిట్టని ప్రభుత్వాలు
- కావాలనే రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజాసంఘాల మండిపాటు
- ఎంత మొత్తుకున్నా ఎవరికి పట్టింపులేదు
- ప్రభుత్వాల తీరుపై రగిలిపోతున్న రైతులు
- ప్రతిపక్ష నాయకులారా మీరైనా రైతులకు అండగా నిలవండి
- రైతుల కష్టాలను అవమాన పరుస్తున్న ప్రభుత్వాలు
- ఒకవైపు భారీ వర్షాలు మరోవైపు యూరియా కొరత ఆగమవుతున్న రైతుల బతుకులు
- రైతులను చిత్రవధకు గురి చేస్తున్న ప్రభుత్వాల మొండి వైఖరి
- డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రైతుల కష్టాలను చూసి చలించిపోవాల్సిన ప్రభుత్వాలు వేధిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు.ఎరువుల కేంద్రాల వద్ద కావలసిన యూరియా సమకూర్చాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేయడంతో పడరాని పాట్లు పడుతున్న సామాన్య రైతులు తండోపతండాలుగా ఎరువుల కేంద్రాలను అంటిపెట్టుకొని అహెూరాత్రులు జాగారాలు చేస్తూ యూరియా బస్తాల కోసం తాపత్రయపడుతున్నారన్నారు.ఒకవైపు యూరియా బస్తాలు అందక మహిళలు కొట్టుకుంటుండగా రైతులు అధికారులపై ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేక స్వరంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వ్యతిరేక నినాదాలు వ్యతిరేక స్వరాలను కురిపిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఇంతగా దిగజారిపోతుందని ఎవరు ఊహించి ఉండరని ప్రజాసంఘాల మండిపాటును సమర్థిస్తూ రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు తక్షణమే మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు.అసలు కైతే రైతు కేంద్రాలను యూరియా కేంద్రాలను సందర్శించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు రాజకీయ ప్రజానిధులు తప్పించుకు తిరుగుతున్నారని రైతులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తుండగా ప్రభుత్వం సునాయాసంగా తీసుకుంటుందన్నారు.కావాలని ఇబ్బందులు పెడుతున్నారా సమస్యలు సృష్టించాలని చేస్తున్నారా తెలియదు గాని అధికారులు మాత్రం ఏసీ హాల్లల్లో పురుసద్గా కూసోని తమాషాలాడుతున్నారన్నారు. రైతులకు ఎంత శాతం యూరియా అవసరమో ప్రభుత్వానికి తెలియజేయవలసిన బాధ్యత రైతు కేంద్రాల అధికారులకు లేదా అంటూ నిలదీశారు.ప్రజా ప్రతినిధులు రైతుల గోస అంటిముంటున్నట్టుగా ఉండడాన్ని తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రజలు తీవ్రంగా పసిగడుతున్నారని ప్రభుత్వాలు మర్చిపోవద్దన్నారు. రైతులు అగ్రహావేషులైతే ప్రభుత్వాల పరిస్థితి ఎంత దయనీయమైన స్థితికి దిగజారిపోతుందో

- మిగతా 2లో..

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

### వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం


### ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి వర్షాలు

### నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, రానున్న నాలుగు రోజులు హైదరాబాద్‌లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో నగరవాసులు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. అయితే, భారీ వర్షం కారణంగా రహదారులపై నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.





## జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

వివరాలు 5లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ

- బీజేపీపై రాహుల్ గాంధీ ఫైర్
- ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీ ఓట్లు దొంగిలించిందన్న రాహుల్
- 'ఓట్ల దొంగ' గద్దె దిగాలంటూ తీవ్ర వ్యాఖ్యలు
- 'ఇండియా' కూటమిలో కలకలం రేపిన క్రాస్ ఓటింగ్
- కూటమి అభ్యర్థికి ఊహించిన దానికంటే తక్కువ ఓట్లు
- కాంగ్రెస్, శివసేన, డీఎంకే ఎంపీలపై క్రాస్ ఓటింగ్ అనుమానాలు

3

## విద్యార్థులను వేధిస్తే ఊరుకునేది లేదు



- సర్టిఫికెట్లు ఇవ్వకుండా సతాయిస్తే సహించేదిలేదు
- ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదని విద్యార్థులను మోస పెడుతున్నారు
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కళాశాల వేధింపులు ఎక్కువయ్యాయి
- విద్యా బలోపేతం అంటే విద్యార్థులను వేధించడమా !
- కక్ష రాజకీయాలతో రగిలిపోతున్న విద్యా వ్యవస్థ
- ఉన్నత విద్యకు అర్హత కోల్పోతున్న మెరిట్ విద్యార్థులు
- పేద విద్యార్థులు ఫీజులు చెల్లించకుంటే ప్రభుత్వమేం చేస్తుంది
- విద్యార్థులను వేధిస్తున్న కళాశాలలో అనుమతులు పూర్తిగా రద్దు చేయాలి : డాక్టర్ బరిగెల శివ

2

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

# ఎరువుల 'కష్టాలు' ఎంతకాలం

మొదటి పేజీ తరువాయి

అంచనాలు వేయడానికి కూడా కష్టతరమవుతుందన్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.రైతులు ప్రాణాలు కోల్పోతున్న పట్టింపు లేకుండా పండుగల సంబరాలలో మునిగితేలుతున్న ప్రజాప్రతినిధులను చూస్తుంటే ఇంతటి సిగ్గుమాసిన తనం ఎలా ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.ప్రభుత్వ అధికారులు ఆఫీసులకే పరిమితమైపోయి రైతుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వాలపై నెట్టివేస్తూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప సమస్యల పరిష్కారం మార్గానికి ప్రభుత్వాలకు నివేదికలు అందించలేకపోతున్నారన్నారు. రెక్కాడితె డొక్కాడని రైతులను అరిగోస పెట్టుకుంటే అధికారులకు ప్రభుత్వాలకు ఏం లాభం జరుగుతుందో తెలియదు గానీ దేవుళ్ళ పండుగలకు చందాల రూపంలో కాసుల వర్షం కురిపిస్తూ సంబరాలతో సంతోషాలతో గడుపుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పండుగలు ఉంటూ తప్పించుకు తిరుగుతూ ఎరువుల కేంద్రాల వద్ద బారులు తీరుతున్న రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.రైతుల కష్టాలు తీర్చనీకి మనసులేణి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతాయన్నారు.యూరియా బస్తాల పంపిణీలలో ప్రభుత్వాలు ఎక్కడ లేనంతగా వెనుక బాటుతనాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. అసమర్థతకు నిదర్శనంగా మారిపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలన రైతుల పట్ల ఎంతటి మొద్దుబారుతనాన్ని ప్రదర్శిస్తూ మోసం చేయడమే కాకుండా ఎరువుల కొరత తీర్చామని నేరుగా మీడియా ముందుకు వచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను ఆత్మహత్యలకు ప్రేరేపించడం పచ్చి మోసంలా భావించాలన్నారు.దానిని తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించి రైతులకు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జరిగిన మేలుఎంత గొప్పగా ఉందో నేడు ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం రైతులను నమ్మిస్తూ మోసం చేస్తున్న తీరును విశ్లేషణాత్మకంగా ఆధారాలతో సహా వివరించి రైతులకు అండగా నిలవాలని వైఎస్ఆర్సిపి నాయకులకు ,శ్రేణులకు, ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే ఓటమిపాలైన నాయకుడు రైతుల పట్ల ఇంతటి బాధను వ్యక్తం చేయడం గొప్పతనంగా భావించాలన్నారు.ఏ ప్రభుత్వం చూసిన రైతు పక్షపాతిగా రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని ప్రకటనలు ఇచ్చుకుంటున్నారన్నారు.దేశంలో ఎక్కడ చూసినా రైతుల ఎరువుల కష్టాలను ఎవరు పట్టించుకోవడంలేదని మొత్తం పని చేసాము రైతుల కష్టాలు తీర్చామని మాత్రమే బహిరంగంగా ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. ఒకవైపు వర్షం రైతులకు కష్టాలు తెచ్చి పెడుతుంటే మరోవైపు ఎరువుల కొరత ఎంతటి కటిక చిక్కులను వెంటాడేలా చేస్తుందో దాన్నంతటిని గమనిస్తుంటే ప్రకృతికి కూడా రైతులు అంటే ఇష్టం లేని విధంగా ఉన్నట్లుగా భావించాల్సి వస్తుందన్నారు.ఎరువుల కోసం కొట్టుకుంటున్న మహిళలను చూస్తే బాదేస్తుందన్నారు.ఎరువులు పంచాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేసిన తీరును గమనిస్తున్న ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలవలేకపోవడం మరో మోసంలా భావించాలన్నారు.రైతుల కష్టాలను పట్టించుకునే నాధుడు ఎక్కడ అంటూ సూటిగా ప్రశ్నించారు.నాయకులు రైతులను పట్టించుకోవాల్సింది పోయి బిజీగా ఉంటున్నారని మండిపడ్డారు.అధికారులు ఎరువులను బ్లాక్లో అమ్ముకుంటున్నట్టుగా రైతులు ఆరోపిస్తుండడం ప్రభుత్వం చర్యలు చేపట్టలేకపోతుందన్నారు.సంపన్నులకు పంచిపెట్టే రీతిగా ఎరువుల కేంద్రాల కాడ ఎక్కడా కనిపించని ధనిక ఆసామి రైతులను చూస్తుంటే వాళ్ళందరికీ కావలసిన యూరియా ముందుగానే సరఫరా అయినట్లుగా అనుమానాలు వ్యక్తపరచాల్సి వస్తుందన్నారు.సామాన్య రైతుల పొట్ట కొట్టి సంపన్నులైన రైతులకు ఎరువులను పంచడం ఎంత మోసంమో ప్రజాపాలనలో రైతులు బాగుపడ్డది ఎక్కడో ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ అధికారులు బహిరంగంగా వెల్లడించాలన్నారు.ఒకవైపు రైతు రాజ్యాన్ని స్థాపిస్తామని గంటపదంగా చెప్పుకుంటూనే రైతులను మోసగిస్తున్నారని ఉన్నోళ్లు ఉన్నోళ్లకే లేని వాళ్ళు ఉన్నోళ్లకే దోచిపెడుతూ అంతా ఒక్కటైపోయి ఎటు చూసినా సామాన్య రైతులని వేదనలకు గురి చేస్తున్నారన్నారు.నష్టాలను కూడా నిజాయితీగా భరిస్తున్న రైతులను చేతులెత్తి మొక్కలన్నారు. ప్రోటో కాల్ సంబరాల్లో సంతోషాలు జరుపుకుంటున్న ప్రజాప్రతినిధులారా సామాన్య బీద రైతులపై కాస్తంతైన మనసు పెట్టండని తెలియజేశారు.రైతుల శ్రమను రైతుల కష్టాన్ని అవమాన పరుస్తున్న ప్రభుత్వాలను చూస్తుంటే రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాలు రైతుల చేతుల్లో బంగబడక తప్పదన్నారు. మరోవైపు రైతుల ఆత్మహత్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తాయని హెచ్చరించారు.లక్షల సంఖ్యల్లో రైతులు బాధపడుతుంటే ప్రభుత్వాలు సంబరాలు సంతోషాల్లో మునిగితేలుతున్నాయన్నారు.ఏ ప్రభుత్వమైనా రైతులపై మనసుపెట్టి సహాయపడాలి గాని పైనకొక మాట పాటించేదో మాటలా చేయకూడదన్నారు.రైతులకు మనోధైర్యంగా నిలబడాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందన్నారు.రైతుల కన్నీళ్లకు రైతుల కష్టాలకు విలువనివ్వని ప్రభుత్వ ప్రతిపక్ష నాయకులు ప్రజాసేవకులమని రైతు బాంధవులమని చెప్పుకోవడంలో చెప్పలేనంత కుట్రలు దాగి ఉన్నాయన్నారు.రైతులకు నేడు జరుగుతున్న నష్టం ప్రభుత్వాలు పదింతలు భరించాల్సి వస్తుందన్నారు.దేశవ్యాప్తంగా రైతుల కష్టాలను మీడియా చాలెంజిగా తీసుకొని ప్రభుత్వాలతో వాదించాలన్నారు.రైతులకు అండగా నిలుద్దాం రైతుల కష్టాల్లో పాలుపంచుకుందాం అంటూ రైతులకు భరోసానిచ్చారు.



# కేంద్ర వికలాంగ సంక్షేమ ప్రతినిధులు వినతి



**న్యూఢిల్లీ(జై భీమ్ న్యూస్)**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దివ్య సామర్థ్య ఉద్యోగుల సంఘం (యూబిఐడీఈఎఫ్) ప్రతినిధుల బృందం భారత ప్రభుత్వం సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రధాన వికలాంగుల కమిషనర్ గౌరవనీయులైన గోవిందరాజు గారిని మర్యాదపూర్వకంగా కలసి,వికలాంగ ఉద్యోగుల సమస్యలు మరియు సంక్షేమ అంశాలపై సమగ్ర ప్రతినిధి పత్రాన్ని సమర్పించింది. ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు లోపం "వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016" ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్ తప్పనిసరి. గత మూడు సంవత్సరాల్లో ఒక్క వికలాంగ ఉద్యోగి కూడా ప్రమోషన్ పొందలేదని ఆవేదన వ్యక్తం చేయబడింది. వెంటనే ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలని కోరారు. బదిలీలు మరియు పోస్టింగ్ లోపాలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం వికలాంగ ఉద్యోగులకు వారి నివాసానికి సమీప ప్రాంతాల్లోనే పోస్టింగులు కల్పించాలని ఉంటుంది. అయితే ఈ మార్గదర్శకాలు అనుసరించబడలేదని పేర్కొన్నారు. భౌతిక మరియు దృశ్య డిజిటల్ యాక్సెసిబిలిటీ లోపాలు బ్యాంకు శాఖల్లో ర్యాంపులు, బ్రెయిల్ బోర్డులు, టాక్టైల్ పేవ్మెంట్, సౌకర్యవంతమైన టాయిలెట్లు లేవని తెలియజేశారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్లు స్క్రీన్ రీడర్, జాస్ సాఫ్ట్‌వేర్ వంటి ఉపకరణాలకు అనుగుణంగా లేవనీ వివరించారు. ప్రతి శాఖ,వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను సర్వసాధారణ యాక్సెస్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చాలని డిమాండ్ చేశారు. దృశ్య లాభం తగ్గిన ఉద్యోగులకు అనుచిత పనుల కేటాయింపు ఆర్థిక లావాదేవీల వెరిఫికేషన్ పనులు మానసిక ఒత్తిడికి కారణమని వివరించారు. సరైన విధి పనులే కేటాయించాలని విజ్ఞప్తి సమానత్వ కల్చర్ లోపం అంతర్జాతీయ వికలాంగ దినోత్సవం (డిసెంబర్ 3) బ్యాంకు అధికారిక క్యాలెండర్లో చేర్చడం లేదు అవగాహన కార్యక్రమాలను చేర్చాలని కోరారు. ఉద్యోగ సంక్షేమ సవరణలు కన్వేయెన్స్ అలవెన్స్ 600 నుండి 5000కు పెంపు జాస్ సాఫ్ట్‌వేర్, హియరింగ్ ఎయిడ్స్, పవర్ వీల్చైర్స్, కాలిపర్స్ లభించాలి. ప్రత్యేక సెలవులు నాలుగు రోజులు నుంచి పదరోజుల వరకు పెంచాలి. ఆరోగ్య బీమా ?15 లక్షల వరకూ పెంపు,ముఖ్య రుగ్మతలకు ప్రత్యేక కవరేజీ చేర్చాలి. ఉబిడేఫ్ "వికలాంగ ఉద్యోగులకు సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన భాగస్వామ్యం కల్పించబడినప్పుడు మాత్రమే గౌరవప్రద జీవితం సాధ్యం అవుతుంది. ప్రభుత్వం తక్షణ మార్గదర్శకాలను అమలు చేయాలని మేము కోరుతున్నాము."ప్రధాన వికలాంగుల కమిషనర్ తక్షణ చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు పి. రాజశేఖర్ జనరల్ సెక్రటరీ ఎన్. అనిల్ అప్పు అధ్యక్షులు ఆర్. స్వామి నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. గణేష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ అమిత్ కుమార్ పాండే డిప్యూటీ జనరల్ సెక్రటరీ.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ

**ఢిల్లీ, జైభీమ్ న్యూస్**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ ఓట్లను దొంగిలించిందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఇదే పని చేస్తోందని, 'ఓట్ల దొంగ' వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో 'ఇండియా' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై మీడియా అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు ఎంపీలు ఓటు వేయడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్న దానికంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ పరిణామం కూటమిలోని ఐక్యతపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర నుంచే ఏకంగా 7 ఓట్లు ఎన్డీయే అభ్యర్థికి వెళ్లినట్లు సమాచారం. వీరిలో నలుగురు కాంగ్రెస్ ఎంపీలు, ముగ్గురు ఉద్ధవ్ సేన ఎంపీలు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి కావడంతో కొందరు డీఎంకే ఎంపీలు కూడా ప్రాంతీయ అభిమానంతో ఆయనకే ఓటు వేసి ఉండవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# విద్యార్థులను వేధిస్తే ఊరుకునేది లేదు

**సర్టిఫికెట్లు ఇవ్వకుండా సతాయిస్తే సహించేదిలేదు**
**ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదని విద్యార్థులను మోస పెడుతున్నారు**
**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కళాశాల వేధింపులు ఎక్కువయ్యాయి**
**విద్యా బలోపేతం అంటే విద్యార్థులను వేధించడమా !**
**కక్ష రాజకీయాలతో రగిలిపోతున్న విద్యా వ్యవస్థ**
**ఉన్నత విద్యకు అర్హత కోల్పోతున్న మెరిట్ విద్యార్థులు**
**పేద విద్యార్థులు ఫీజులు చెల్లించకుంటే ప్రభుత్వమేం చేస్తుంది**
**విద్యార్థులను వేధిస్తున్న కళాశాలలో అనుమతులు పూర్తిగా రద్దు చేయాలి : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతామంటూ తప్పుడు మాటలు మాట్లాడి విద్యార్థులను వేధిస్తున్న ప్రభుత్వాలను చూస్తుంటే విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసే వరకు విద్యాసంస్థలు ప్రభుత్వం అంత సునాయాసంగా వదిలిపెట్టేలా లేరని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేయాల్సిన ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాలు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్స్ రాలేదని ప్రభుత్వం చెల్లించే లోపు ఆలస్యం జరిగినట్లయితే కళాశాల కోర్సుల ఫీజు చెల్లించి ధ్రువపత్రాలు తీసుకెళ్లాలని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ వేధింపులకు గురి చేస్తున్నడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనలకు మానసిక వేదనలకు గురవుతూ ఉన్నత విద్యను చేరుకోలేమనే భయంతో మధనపడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వం విద్యార్థులను హింస పెట్టడం కోసమే ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో చెల్లించడం లేదని రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 8 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా విద్యాశాఖను బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వం మాట్లాడుతుండడం సిగ్గు కరంగా ఉందన్నారు.విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం ఆరాటపడుతున్న పేద విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా మండల సంస్థ ఆయా కోర్సులలో అడ్మిషన్స్ పొందుటకు వెబ్ ఆప్షన్స్ కు అవకాశం ఇవ్వడం తద్వారా విద్యార్థులు ఆన్లైన్ లో కళాశాలలను ఎంపిక చేసుకోవడం లాంటివి జరిగిపోతున్నాయన్నారు.తర్వాత ధ్రువపత్రాల పరిశీలన ఉంటుండగా ఇప్పటివరకు ఏ ప్రభుత్వ విశ్వవిద్యాలయమైన ఏ ప్రైవేట్ కళాశాల విశ్వవిద్యాలయాలైన విద్యార్థుల దృవపత్రాలను చెల్లించకపోగా ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు చెల్లించలేదు మీరంతా చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లండని బెదిరింపులకు దిగుతుండడం గమనిస్తుంటే ప్రభుత్వమే కావాలని ఫీజులు చెల్లించకుండా కళాశాలలు విశ్వవిద్యాలయాల యాజమాన్యాలచే విద్యార్థులను వేధింపుల గురిచేసి విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకాలు పరుస్తూ ఆనంద పడుతున్నారన్నారు.నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు ఆడుతున్న విశ్వవిద్యాలయాల అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వాలు విద్యార్థులను వేధించుకుంటూ విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడడం చూస్తుంటే విద్యార్థుల జీవితాలను నాశనం చేసే వరకు వదిలిపెట్టేలా లేరన్నారు.ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల వేధింపులపై కళాశాలల యాజమాన్యాలను రెచ్చగొడుతున్నట్టుగా విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ అనేది కళాశాలకు ప్రభుత్వానికి సంబంధం ఉంటుంది కానీ విద్యార్థులకు ఏం సంబంధం అని ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ మంజూరు చేస్తామని బెదిరిస్తుండడం వేధిస్తుండడం విద్యార్థులను చిత్రవధకు గురి చేస్తుండడం తక్షణమే మానేసి పేద విద్యార్థులు చదువు పూర్తి చేసుకొని పై చదువుల కోసం ఆశిస్తున్న విద్యార్థుల ధ్రువపత్రాలను తక్షణమే ఇచ్చే విధంగా ప్రభుత్వ విద్యాశాఖ కార్యాలయం బాధ్యత తీసుకొని కళాశాలలను మందలించాలని లేదంటే పేద విద్యార్థులు కళాశాలలు పెడుతున్న వేధింపుల వల్ల విశ్వవిద్యాలయాలు పెడుతున్న మనోవేదన వల్ల ఆత్మహత్య చేసుకునే ఆస్కారం ఉంటుందని హెచ్చరించారు.

# హైడ్రా స్వాదీనంలో విలువైన ప్రభుత్వ భూమి


**హైడ్రా విశ్వ ప్రయత్నాలకు నీరాజనాలు పలుకుతున్న ప్రజలు**
**చెరువులు నాలలు ప్రభుత్వభూముల కబ్జాలపై నేరుగా వినతి పత్రాలు ఇస్తున్నారు**
**హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్ సేవలు అత్యంత ప్రతిష్టాత్మకం**
**కూకట్పల్లి లో 1.20 ఎకరాల ప్రభుత్వ స్థలం స్వాధీనం**
**రూ. వంద కోట్ల విలువైన భూమికి కంచె నిర్మాణం**


**కూకట్పల్లి జై భీమ్ న్యూస్ :-**


మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని కూకట్పల్లి గ్రామం సర్వే నంబరు 276లో 1.20 ఎకరాల భూమిని బుధవారం హైడ్రా స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుంది. ఆల్విన్ కాలనీకి ఆనుకుని ఉన్న 276 సర్వే నంబరులో 2.39 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇప్పటికే కొన్ని ఇళ్లు నిర్మాణం జరిగాయి. ఇంకా మిగిలి ఉన్న 1.20 ఎకరాల భూమి కబ్జా కాకుండా హైడ్రా కాపాడింది. స్వాధీనం చేసుకున్న భూమి చుట్టూ కంచె వేసింది. అయితే ఈ భూమి తమదంటూ హైదరాబాద్ ఆల్విన్ ఎంప్లాయీస్ హౌసింగ్ కమిటీ పోరాడుతోంది. ఇదే సమయంలో ఆల్విన్ కాలనీ సంక్షేమ సంఘంతో పాటు ఆ పక్కనే ఉన్న కాకతీయనగర్ కాలనీ వాసులు మాత్రం ఈ భూమిని కాపాడి.. పార్కును నిర్మించాలని లని డిమాండ్ చేస్తున్నారు. ఎవరి డిమాండ్లు ఎలా ఉన్నా.. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవ్వకుండా హైడ్రా ఫెన్సింగ్ వేయడంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రజావాణి ఫిర్యాదుల మేరకు..**

హైదరాబాద్ ఆల్విన్ ఎంప్లాయీస్ హౌసింగ్ కమిటీకి 1986లో ప్రభుత్వం 79.29 ఎకరాల స్థలాన్ని ఇచ్చింది. రెండు దశల్లో ప్లాట్ల కేటాయింపు జరిగింది. ఇంకా ఇల్లు రానివారు కొంతమంది ఉన్నారంటూ పక్కనే ఉన్న 2.39 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని హైదరాబాద్ ఆల్విన్ ఎంప్లాయీస్ హౌసింగ్ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు డబ్బులు కూడా చెల్లించినట్టు కమిటీ ప్రతినిధులు చెబుతున్నారు. కమిటీ ప్రతినిధులు కొనకుండానే 2.39 ఎకరాల్లో ప్లాట్లు వేసి అక్రమంగా అమ్మారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆల్విన్ కంపెనీ బంద్ అయ్యింది. ఇంకా ఆ కమిటీ మనుగడలో లేదని.. ఆల్విన్ కాలనీలోని ప్లాట్లు కూడా ఇష్టానుసారం అమ్మేశారని ఆ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడి ఖాళీ స్థలంలో అక్రమ పార్కింగ్ కొనసాగుతోందని.. దీంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులను విచారించిన హైడ్రా.. సర్వేనంబరు 276లో ఉన్నది 2.39 ఎకరాలు ప్రభుత్వ స్థలమే అని నిర్ధారించింది. ఇప్పటికే కొన్ని ఇళ్లు రాగా.. మిగిలి ఉన్న 1.20 ఎకరాల స్థలాన్ని కాపాడి బుధవారం ఫెన్సింగ్ వేసింది.









సంపాదకీయం

# విద్య, వైద్యం జాతీయీకరణ జరగాలి

విద్య–, వైద్య రంగాలలో నెలకొన్న అసమానతలు తొలగించకుండా సామాజిక,– ఆర్థిక–, రాజకీయ –సాంస్కృతిక రంగాలలో సమానత్వం సాధించడం అసాధ్యం. ప్రజల మధ్య సోదర భావం, జాతీయ ఐక్యత, సమైక్యత సాధించాలంటే విద్య,–వైద్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ విద్య, –వైద్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కలిగించేందుకు తగిన కృషి జరపాలి. అంతర్గత వలసాధిపత్యాన్ని, వనరుల దోపిడీ, తరలింపును నిరసిస్తూ తెలంగాణ ప్రజలు ప్రజాస్వామిక పద్ధతుల్లో సుదీర్ఘకాలం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. విద్య, –వైద్యరంగాలలో ప్రైవేట్, కార్పొరేట్ విధానాన్ని సంపూర్ణంగా నిషేధిస్తూ సమగ్ర చట్టం తేవాలి. విద్య–, వైద్యం పేరిట జరిగే దోపిడీని అరికట్టాలి. ప్రజలందరికీ ఒకే రకంగా ఉపయోగపడేలా కమ్యూనిటి (ప్రజా) విద్యాలయాలు,– వైద్యశాలలు స్థాపించి అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులో వుంచాలి.

ప్రభుత్వ ఉద్యోగాలకు, పదవులకు ప్రభుత్వ విద్యా సంస్థలల్లో చదివిన వారే అర్హులు అనే నిబంధనను విధిగా తీసుకు రావాలి. ప్రభుత్వ ఉద్యోగులు, –ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివించాలనే విధి విధానాలను రూపొందించాలి. పాలకులకు ఒక న్యాయం, ప్రజలకు వేరొక న్యాయం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. పాలకులు, –ప్రజలు అందరూ ఒకే రకమైన విద్య, –వైద్య సదుపాయాలు పొందాలి. అందుకోసం విద్య–, వైద్య రంగాలలో సమూల మార్పులు తేవాల్సివుంది. ఈ సామాజిక లక్ష్యం నెరవేరాలంటే యుద్ధప్రాతిపదికన విద్య, –వైద్య రంగాలను జాతీయీకరణ చేయడమే ఏకైక పరిష్కార మార్గం. రాజకీయ పార్టీలు విద్య–, వైద్యంపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి. విద్య–, వైద్యం జాతీయీకరణ జరిగేంత వరకు ఆయా పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యమ, ఉద్యోగ, హక్కుల సంఘాలు ప్రజలపక్షం వహిస్తూ ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలి.

విద్య, వైద్యం సమాజపరమైన ఉమ్మడి అంశంగా పరిగణిస్తూ పాలకుల విధానంలో మార్పురావాలి. పాలకులు తమకు తాముగా ప్రభువులుగానో, గొప్పవాళ్ళుగానో ఊహించుకుంటూ ప్రజలకన్నా భిన్నమైన వసతులను, సౌకర్యాలను, రక్షణలను పొందుతున్నారు. నిజానికి ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులుగా, ప్రజాధనానికి రక్షకులుగా ఉండాలి. పాలనలో నిజాయితీ, పారదర్శకత, చిత్తశుద్ధి, అంకితభావం అన్నింటికి మించి ప్రజాస్వామిక, మానవీయ విలువలు పాటించాలి. విద్య, –వైద్యంలో నిర్మాణపరమైన, నిర్వాహణ పరమైన లోపాలను గుర్తించి ప్రజాస్వామిక విలువల దృష్టితో సవరించాలి. కులాల పేరిట, మతాల పేరిట విద్యా సంస్థల ఏర్పాటు, వసతి గృహాల ఏర్పాటు తక్షణమే రద్దు చేయాలి. వసతి గృహాలు ఒక చోట, –విద్యాలయాలు మరొక చోట అనేది కూడా సరైంది కాదు. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు ఒకే క్యాంపస్‌లో వుండే విధంగా మండల కేంద్రం యూనిట్‌గా ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయులు– విద్యార్థులు అదే క్యాంపస్‌లో నివాసం ఉండేటట్లు చూడాలి. అన్ని రకాల అవసరాలు, సౌకర్యాలు అక్కడే ఏర్పాటు చేయాలి. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువే విద్యార్థులు ప్రతి మండలంలో సగటున 8 నుండి 10 వేల వరకు ఉంటారు.

ఒకే చోట ఈ మొత్తం విద్యార్థులకు సరిపడా అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం పెద్ద కష్టమైన పనేమీ కాదు. మొత్తం విద్యా బోధనను ఇంగ్లీష్ మీడియంలోనే నిర్వహించాలి. పాఠశాల స్థాయి నుండే అనుభవపూర్వక విద్యను ప్రవేశపెట్టాలి. కులవృత్తులను వృత్తి విద్యా కోర్సులుగా పరిగణించాలి. కంప్యూటర్ విద్యను ప్రాథమిక స్థాయి నుండే తప్పనిసరి చేయాలి. ఉన్నత విద్య కోసం నిర్వహించే అన్ని రకాల పోటీ పరీక్షలను రద్దుచేయాలి. పిజి, పిహెచ్‌డి చదువులకోసం జిల్లా కేంద్రంగా అన్ని రకాల కోర్సులతో యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలి. విద్యా సంస్థల సమయ పాలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్ణయించాలి. మిగతా సమయాన్ని అనుభవపూర్వక వృత్తి విద్యకు కేటాయించాలి. ఇంటర్ మీడియేట్‌లో ఉన్న స్వేచ్ఛపూరిత అడ్మిషన్ ప్రక్రియనే అన్నిరకాల ఉన్నత చదువులకు వర్తింప చేయాలి. ప్రస్తుత విద్యా వ్యవస్థలో నెలకొని ఉన్న లోపాలను గుర్తించి సవరించాలి. ఇంటర్ తర్వాత అన్ని రకాల డిగ్రీ, పిజి, పిహెచ్‌డి కోర్సులకు నేరుగా అవకాశం కల్పించాలి.

ప్రజాస్వామిక, శాస్త్రీయ, లౌకిక దృక్పథంతో విద్యా నిర్మాణంజరగాలి. చదువులకు, కొలువులకు సంబంధంలేని విద్యా విధానాన్ని తొలగించాలి. ప్రైవేట్ విద్య–, వైద్య సంస్థలను, కోచింగ్ సెంటర్లను పూర్తిగా నిషేధించాలి. ఇప్పటివరకు ప్రైవేట్ విద్య, –వైద్య సంస్థల్లో పనిచేసిన అధ్యాపకులకు, డాక్టర్లకు అనుభవం, అర్హతలను, అవసరాలను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆర్ఎంపి, పిఎంపిలుగా ఉన్న గ్రామీణ వైద్యులకు అర్హత, అనుభవాలను బట్టి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గ్రామీణ వైద్య సహాయకులుగా నియమించాలి. వివిధ సంక్షేమ పథకాల పేరుతో విద్య, –వైద్య రంగాల నుండి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు చేరుతున్న నిధులతో ప్రభుత్వమే నాణ్యమైన, మెరుగైన చక్కటి విద్య–, వైద్యాన్ని ప్రజలకు అందించవచ్చు. అంగన్వాడీ కేంద్రాలను, పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చి దిద్ది, (ఎల్‌కెజి, యుకెజి) విద్యను అందించాలి. విద్య,– వైద్య సేవల నిమిత్తం ప్రజల నుండి ఏ రూపేన, ఏ విధమైన ఖర్చులు, ఫీజులు వసూలు చేయరాదు. మొత్తం నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. దేశరక్షణ రంగంతో సమానంగా విద్య–, వైద్య రంగాలను పరిగణించి నిధులు కేటాయించాలి. కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాలు విద్య–, వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు ప్రస్తుత అవసరాలకు ఏమాత్రం సరిపడవు.

ఈ రెండు రంగాలకు వేరువేరుగా కనీసం 20 శాతానికి తగ్గకుండా బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ప్రజలు, ప్రభుత్వం ఈ రెండు రంగాలపై ప్రధాన దృష్టి సారించాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విద్య,–వైద్య సంస్థలను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో ప్రజా విద్య, వైద్య శాలలను నిర్మించాలి. విద్య, వైద్యం జాతీయీకరణ జాతికి జీవంపోసి బతుకుకు భరోసా నిస్తుంది. మానవహక్కులు, –ప్రాథమిక హక్కుల పరిరక్షణకు విద్య, వైద్యం జాతీయీకరణ ప్రధానమైనది. విద్య–, వైద్యం జాతీయీకరణ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం, ఆవశ్యకతను గుర్తించి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రజాస్వామిక హక్కులను, ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రజల పక్షాన నిలవాల్సి ఉంది. సామాజిక, –ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వాన్ని, న్యాయాన్ని సాధించడానికి, జాతీయ సమైక్యత– సమగ్రతను కాపాడటానికి, ప్రజాస్వామిక పౌరసమాజ నిర్మాణానికి విద్య, వైద్యం జాతీయీకరణ దోహద పడుతూ సకల జనుల సమగ్రాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుంది. విద్య–, వైద్యం జాతీయీకరణ భారత జాతీయ సమాజానికి దారిచూపే వెలుగు రేఖ అవుతుంది.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో, యూనివర్సిటీ మొదటి గేటు ముందు రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టి బొమ్మ దహనం చెయ్యడం జరిగింది , ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ మాట్లాడుతూ గ్రూప్ –1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు ,రాజకీయ నాయకుల పునరావాస కేంద్రంగా టీ.జీ.పి.ఎస్.సి, వాటాలు పంచుకోవడంలో నేతలు, అధికారులు బిజీగా ఉన్నారని, ప్రభుత్వాలు మారితే టీ.ఎస్. పి. ఎస్.సి పేరు టీ.జీ.పి.ఎస్. సి గా మారింది తప్పితే బోర్డు తీరులో మార్పు రాలేధని నిరుద్యోగులు,విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నది, వెంటనే టీ.జీ.పి.ఎస్.సి బోర్డు ను రద్దు చేసి,గ్రూప్స్ పరీక్షల నిర్వహణ బాధ్యతను యూ.పి.ఎస్.సి కి అప్పగించాలని, గ్రూప్ –1 పరీక్షల పూర్తి ఎపిసోడ్ పై సి. బి.ఐ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలి, తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జీ డా.నిమ్మల రాజేష్, యూనివర్సిటీ సెక్రెటరీ జ్ఞానేశ్వర్,విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, ఫణీంద్ర,జాయింట్ సెక్రటరీ శివంజి, చరణ్,సంజీవ్, అఖిల్,సాయి, సాగర్,రాజు,సాయి ,తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# వైద్యరంగంలో సరికొత్త సాంకేతికతతో ఎన్నో ఆవిష్కరణలు జరుగుతున్నాయి






**వరంగల్ మహా నగరంలో వైద్యరంగంలో అందుబాటులో మెరుగైన వైద్యం అందించాలి**
**పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలి**
**రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరమైన వరంగల్,హనుమకొండ,కాజీపేట లో అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన వైద్య సదుపాయాలు ఏర్పాటు జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ములుగు రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన రెనోవా బన్ను క్యాన్సర్ దవాఖానను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ గోదా విష్ణు వర్ధన్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా హాజరై హాస్పిటల్ ప్రారంభించారు. నూతన మెడికల్ విధానంతో వస్తున్న రెనోవా బన్ను యాజమాన్యం పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. దవాఖానాలో ఏర్పాటు చేసిన సరికొత్త సాంకేతిక ఈ సందర్భంగా పరిశీలించారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉందన్నారు.ప్రభుత్వ దవాఖానలతో పాటు ప్రైవేట్ దవాఖానల్లో ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేస్తామని ముఖ్యమంత్రి వైద్యరంగంలో నూతన ఒరవడి సృష్టించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందన్నారు.ఇప్పటికే నియోజకవర్గంలో వైద్యరంగంలో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ కొత్త దవాఖానాల ద్వారా స్థానికులుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం,స్థానిక వైద్యులే ఈ హాస్పిటల్ సమూహంగా నడిపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వైద్య రంగంలో ప్రభుత్వ ఆలోచన,ప్రైవేటు ఆసుపత్రుల ఆలోచన ఒక్కటే అని అందుబాటు మెరుగైన వైద్య సేవలను అందించడమే అని పేర్కొన్నారు. డాక్టర్ నాయిని శ్రీ గోదా మాట్లాడుతూ.. మన ప్రాంత యువ వైద్యులను భాగస్వామ్యం చేస్తూ దవాఖాన ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.నేను వైద్య వృత్తిలో ఉన్న తరుణంలో మెరుగైన సాంకేతికతను తీసుకువరావడం గొప్ప పరిణామం అన్నారు.ప్రారంభ దశలోనే పేద ప్రజలకు వరప్రదాయినిగా నిలిచి ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో ఉండటం పేద ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు.హనుమకొండ నగరంలో ఇప్పటికే ప్రభుత్వం ఘనణీయమైన అభివృద్ధి చేస్తూన్నప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల అభివృద్ధి చెందడం స్థానికంగా హైదరాబాదు తరహా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు.వరంగల్ నగరంలో క్యాన్సర్ వ్యాధికి నూతన వైద్య పరికరాలతో అందుబాటులో రావడం ద్వారా రోగులకు మరింత చేరువ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ ,డైరెక్టర్ లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దందా ఏరివేత

**కల్తీ లిక్కర్ మందు నుండి ప్రజలను కాపాడుతున్న పోలీస్ అధికారులు**
**బెల్ట్ షాపులపై జరుగుతున్న విస్తృత దాడులు**
**మొన్న వ్యభిచార నిర్వహణ గృహం పై దాడి**
**ఆమొన్న పేకాటపై దాడి**
**నేడు బెల్ట్ షాపులపై దాడి**
**అక్రమంగా కొనసాగించే ఎలాంటి వ్యాపారాలనైనా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి**
**హనుమకొండ ఏసీపి నరసింహారావు**



**కేయూ పోలీస్ స్టేషన్ జై భీమ్ న్యూస్**

కేయూ బాలమిత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ దందా పరంబరను ఏరివేస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవడంలో పోలీస్ అధికారుల పాత్ర ఎంతటి ప్రాధాన్యతను సంతరించుకుంటుందో బుధవారం గుండ్ల సింగారంలో పోలీస్ అధికారులు దాడులు నిర్వహించి బెల్ట్ షాపుల నిర్వాహకులను పట్టుకోవడమే కాకుండా విలువ కలిగిన లిక్కర్ ను గుట్కా ప్యాకెట్లను సీజ్ చేయడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. కేయూ ఇన్స్పెక్టర్ రవికుమార్ రహస్యంగా కొనసాగుతున్న అక్రమ దందాల పట్ల నిఘా నేత్రాలను ఉపయోగిస్తున్నట్లు పక్కా సమాచారాలను సేకరిస్తూ ఉన్నత అధికారులకు సమాచారాలను చేరవేస్తుండటంతో పాటు వారి సూచనలు సలహాలతో అక్రమ దందా నిర్వాహకులను ఏరిపారేస్తున్నారు. మొన్న గోపాల్ పూర్ లో రహస్యంగా జరుగుతున్న వ్యభిచారం పట్టుకున్నారు ఆ మొన్న రహస్యంగా ఆడుతున్న పేకాట దారులను పట్టుకొని శభాష్ అనిపించుకున్నారు నేడు రహస్యంగా జరుగుతున్న అక్రమ లిక్కర్ విక్రయ దందాను గుట్కా ప్యాకెట్ల వ్యాప్తిని పట్టేసి కేయూ పోలీసుల పవర్ ఏ రీతిగా ఉంటుందో నగరానికి తెలియజేశారు ఒక్కొక్కటిగా అక్రమ దందాపై సమాచారాలను సేకరిస్తూ నిఘా వర్గాల సమాచారంతో గురి తప్పకుండా కేసులను చేదించడమే కాకుండా నిజాయితీని కనపరుస్తూ వాటన్నిటిని సీజ్ చేసి పకడ్బందీగా కేసులు నిర్వహిస్తున్నారు. కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా సాగుతున్న ఎలాంటి దందానైనా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని నగర ప్రజలను ఎసిపి నరసింహారావు కోరారు. ప్రజల శాంతి భద్రతలకు, ప్రజల ఆరోగ్యాలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. దాడుల సమయంలో పోలీసులు రూ.25,000/– విలువైన మద్యం, రూ.5,000/– విలువైన అంబర్ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ వ్యాపారంలో నిమగ్నమైన వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేశారు. ఈ దాడులలో ఏసీపీ నరసింహారావు ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ రవీందర్ ప్రవీణ్ కుమార్ లతో పాటుగా పోలీస్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ రహస్య చేధనలో ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్న కేయూ పోలీస్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీలు ప్రత్యేకంగా అభినందించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# హనుమకొండ జేఎన్ఎస్ లో నవంబర్ 10నుండి 23వరకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ







## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

జై భీమ్ న్యూస్ హన్మకొండ

ఆర్మీలో చేరేందుకు గత కొన్ని నెలల క్రితం ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబర్ 10నుండి 23వ తేదీ వరకూ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ గురించి ఆర్మీ అధికారులు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమావేశమై ర్యాలీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కల్నల్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ నియామకాల కోసం గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. ఈసారి హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్ని వీర్ ల నియామకాల ఇప్పటికే దరఖాస్తు ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9వేల మంది వరకు అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్ట్ తో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్, విద్యార్హతల ధ్రువ పత్రాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటునందించాలని అన్నారు. స్టేడియంలో ట్రాక్ తో పాటు బ్యారికేడింగ్, టెంట్లు, షామియానాలు, విద్యుద్దీపాలు , సీసీ కెమెరాలు, జనరేటర్, మొబైల్ టాయిలెట్స్, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ బందోబస్తు, మెడికల్ టీం, అగ్నిమాపక, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని ఆర్మీ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా ఈ ఏడాదిలో హనుమకొండ జిల్లాలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించే అవకాశం దక్కడంతో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్మీ మేజర్ ప్రకాష్ రాయ్, ఆర్మీ అధికారులు గురు దయాల్ సింగ్, సుభాష్, వి.వి. నాయుడు, వినోద్ కుమార్ శర్మ, మనీష్ కుమార్, ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, సిపిఓ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో సైనిక్ స్కూల్‌ను త్వరితగతిన ప్రారంభించాలి

ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను బుధవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర ఎంపీలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్‌లో సైనిక్ స్కూల్ త్వరితగతిన ప్రారంభించాలన్న ప్రత్యేక అభ్యర్థనను ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రికి సమర్పించారు. ఎంపీ మాట్లాడుతూ %-% "సైనిక్ స్కూల్ ప్రారంభమైతే యువతకు నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగంలో ప్రోత్సాహం లభించడమే కాకుండా, జిల్లా అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రస్తుత టీపీటీ విధానానికి బదులుగా పాత పద్ధతిలోనే నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరుతున్నాను. సైనిక్ స్కూల్ ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా తీర్చిదిద్దబడతారు. ఇది వారిని దేశసేవ దిశగా నడిపించే గొప్ప అవకాశం అవుతుంది" అని పేర్కొన్నారు. అంతేకాకుండా గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వినతిపత్రం అందజేశారు. మూసీ ఈసీ నదుల సంగమం సమీపంలో గాంధీ "సర్కిల్ ఆఫ్ యూనిటీ" నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు కూడా రక్షణ మంత్రికి తెలియజేశారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు ప్రతీకగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీలు కేంద్ర మంత్రికి వివరించారు.

# డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత న్యాయ సలహాలు ప్రారంభం

తేరాల యుగంధర్ కార్యదర్శి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ బుధవారం నుండి సేవలు ప్రారంభించింది. ఈ క్లినిక్‌లో ప్రతి బుధ, శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు న్యాయ సలహాలు అందుబాటులో ఉంటాయి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు పారాలీగల్ వాలంటీర్ ఎం.ఉపేందర్‌ను న్యాయ సలహాదారుగా నియమించారు. ఆరంభ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు తాడూరి లక్ష్మినారాయణ, గంగారపు యాదగిరి, సుమతి, డాక్టర్ ఉష పాల్గొన్నారు. అవసరమున్న వారు ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8074979359 తేరాల యుగంధర్, కార్యదర్శి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హనుమకొండ తెలిపారు.

# కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద రజక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద రజక విద్యార్థి సంఘం ఇన్ చార్జ్ కోరపల్లి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర ధీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ అని కొనియడారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.వి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్ మండల అధ్యక్షుడు చందు, ఆనందం, ములుకుంట్ల ఐలేష్, బి.ఆర్.ఎస్వి రాష్ట్ర నాయకులు శరత్ చంద్ర ,భైరపాక ప్రశాంత్, ఆరూరి రంజిత్ వీరస్వామి పోచంపల్లి రఘుపతి వైనాల స్వామి, అభిషేక్ ఐలోని, రాజు, బ్రిడ్జిగిరి శ్రావణ్, రజక సంఘం నాయకులు ఆదిత్య సాయి .రామారావు రాజు నాగరాజు, సతీష్, స్వామి, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కే.యూ వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజీల కబడ్డీ టోర్నమెంట్

ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల అద్వర్యం లో ఇంటర్ కాలేజీ ల కబడ్డీ టోర్నమెంట్ సెలక్షన్ నిర్వహిస్తునట్టు, విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ డిగ్రీ, పి.జి. కాలేజీ లు పాల్గొనవచ్చు అని, ఈ సెలక్షన్ లు సెప్టెంబర్ 11, 12 తెదిలల్లో విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణం లో నిర్వహిస్తారని తెలియచేస్తూ వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటి తరానికి స్ఫూర్తి వీరనారి చిట్యాల (చాకలి) అయిలమ్మ అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

విశ్వవిద్యాలయ బి.సి. సెల్ అద్వర్యం లో, సంచాలకులు డాక్టర్ బి.సతీష్ అద్యక్షతన, ఆడిటోరియం ప్రాంగణం లోన్, బి. సి. సెల్ కార్యాలయం లో నిర్వహించిన "వీరనారి చిట్యాల (చాకలి) అయిలమ్మ 40 వ వర్ధంతి" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, విద్యార్థులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, ఆమె ధైర్య సాహసాలను, పట్టుదలను కొనియాడారు, ప్రతికూల పరిస్థితి లో కుడా ఎలా నిలబడింది వివరించారు. ఈ కార్యక్రమం లో పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు, ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, బోటనీ విభాగ అధిపతి డాక్టర్ బి.లలిత కుమారి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, విద్యార్థినిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళ లోకానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

మంద సంపత్ సి.పి.ఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు



జై భీమ్ న్యూస్ హన్మకొండ

ఈరోజు 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ లో మేకల రఘుపతి స్మారక భవనంలో ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం ఆలకుంట మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చింది. ఆరోజు నిజాం నవాబుల నిరంతృశ్యపాలనకు విసునూర్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుం బిగించిన స్ఫూర్తిని మనం మర్చిపోలేముదేశ్ ముఖ్ గుండాలను ఎదిరిస్తూ ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకుల అండతో పంటలను కాపాడుకోవాలని తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీర్తి బావుట నిలిచింది. పండించిన పంటను దోచుకోవడానికి నిజాం నవాబ్ దేశ్ముఖ్ గుండాలు చేసిన కుట్రలను తిప్పి కొట్టి తన పండించిన ధాన్యాన్ని తన గడీలలకు వెళ్లి తిరిగి తీసుకొచ్చుకొని వీర వనితగా వీరనారిగా నిలిచింది. అంతేకాదు తన పోరాట స్ఫూర్తి గ్రామాల్లో చైతన్యాన్ని రగిలించింది వెట్టిచాకి వ్యతిరేకంగా పల్లెలన్నీ నిజాం నవాబ్ విసునూరు రజాకారుల మూకలపై తిరగబడడానికి కారణమైంది అని ఆయన అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి కారణమైంది. కానీ ఇప్పటికీ ప్రజల జీవన విధానంలో ఎలాంటి మార్పు లేదు పాలకవర్గాలు సైతం ఐలమ్మ స్ఫూర్తితో ప్రజల యొక్క సమస్యల పరిష్కారాన్ని దిశగా పనిచేయడం లేదని ఆయన కోరారు. ఐలమ్మ 1995 సెప్టెంబర్ 10న తుది శ్వాస విడిచేంతవరకు మహిళ కార్మిక లోకానికి పోరాట స్ఫూర్తినిచ్చే విధంగా ఎర్రజెండా నీడలో నేలకొరిగిందని ఆయన అన్నారు ఇప్పటికైనా మహిళ సోదరీమణులందరికీ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళ లోకం ముందుకు సాగాలని అప్పుడే వారికి ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళు అవుతామని వారు మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో అలాకుంట మల్లయ్య మాచర్ల సతీష్, ఉపేందర్, నేతగాని భారతి,అఖిల సరిత,నాగమణి, బద్రమ్మ, ఉమా, రోజా సత్యమ్మ, మణి, యమునా, విజయ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్‌కి హృదయపూర్వక అభినందనలు

జై భీమ్ న్యూస్ హైదరాబాద్



ఎన్డీఏ తరపున విజయం సాధించిన మీకు, మా పార్టీ ఎన్సీపీ (ఎన్డీఏ కూటమి) తరపున నేను మద్దిశెట్టి సామేలు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మొత్తం 452 ఎలక్టోరల్ ఓట్లు (సుమారు 60.10% చెల్లుబాటు అయ్యే ఓట్లు) సాధించడం, పార్లమెంట్ సభ్యులు మీ నాయకత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం. మీరు రాజ్యసభను జ్ఞానం, గౌరవం మరియు రాజ్యాంగ విలువల పట్ల అచంచలమైన కట్టుబాటుతో ముందుకు నడిపిస్తూ విజయవంతమైన పదవీకాలాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను.

# విద్యా,వైద్య దోపిడిని చట్టాల ద్వారానే నియంత్రించాలి





### విద్య,వైద్యంపై విద్యార్థులు, యువజనలు పోరాడాలి
### ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

ప్రస్తుతం సమాజంలో ప్రజలకు అందుబాటులో లేని విద్య, వైద్య దోపిడీని ప్రభుత్వాలు చట్టాల ద్వారానే నియంత్రించాలని, ప్రభుత్వాలు ఈ దోపిడీ నివారించే వరకు విద్యార్థులు యువజనులు మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు అన్నారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవంలో భాగంగా ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్ లో ఎ.ఐ. ఎఫ్. డీ. వై - ఎ.ఐ.ఎఫ్.డీ.ఎస్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో "విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి " అని జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశ ప్రారంభానికి ముందు వీరనారి సాకలి ఐలమ్మ చిత్రపటానికి, అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారి చిత్రపటానికి హాజరైన వ్యక్తులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా ఆ దేశ ప్రజలకు ఉచితంగా విద్యా,వైద్య సదుపాయాన్ని కల్పిస్తున్నాయని అన్నారు.మన దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవ చేసింది ఏమీ లేదని ప్రజలు ఏదైనా అనారోగ్యాల గురైతే మంత్ర తంత్రాలను జపించే విధానాన్ని బోధిస్తుందని అన్నారు. విద్యలో పూర్తిగా కాషాయకరణను చెప్పించి శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ప్రజలకు దూరం చేసే మనువాద పాలసీని తెచ్చిందని ఆరోపించాడు. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు 31 నుండి 52 వరకు అమలు చేస్తే ప్రజలు ఉద్యమించవలసిన అవసరం ఉండదని గుర్తు చేశారు. అలాకాకుండా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూనే ప్రాథమిక హక్కులను కూడా ప్రజలకు చెందకుండా బిజెపి ప్రభుత్వం పూనుకుందని అన్నారు. రాష్ట్రంలో కూడా విద్య వైద్యం సామాన్యులకు అందుబాటులో లేకుండా చేస్తూ కార్పొరేట్, పెట్టుబడిదారులకు వ్యాపార సర్కుగా ప్రభుత్వాలు మార్చినాయని అన్నారు. నాటి నుంచి విద్యావ్యవస్థలో ఎలాంటి మార్పు రాష్ట్రంలో రాలేదని అన్నారు. వైద్యం ప్రజలకు అందుబాటు లేకుండా కార్పొరేట్ హాస్పిటల్స్ బలపడేందుకు ప్రభుత్వం ప్రోత్సాకాలు పెరిగినయని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా విద్య కంట్రోల్ బోర్డ్ ఏర్పాటు చేసినట్లే వైద్యాన్ని కూడా కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని గుర్తు చేశారు. సామాన్యులకు అందుబాటులో లేకుండా వైద్యం ఉందని ప్రైవేటు దోపిడిని అరికట్టాలంటే ఒకే విధమైన ఫీజ్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఇది విద్యా వైద్యం రంగాలలో ప్రైవేటు యజమానానికి ఉండాలని ప్రతిపాదించారు. పూర్తిగా పేద సామాన్య మధ్యతరగ ప్రజలకు విద్య వైద్యం అందాలంటే ప్రభుత్వం విద్య వైద్య దోపిడి నియంత్రణ చట్టం చేయాలని దాని ద్వారానే దశలవారీగా ఈ రంగాల ప్రైవేటికరుణ ను నియంత్రించి కాలక్రమంలో పూర్తిగా ప్రభుత్వమే ప్రజలకు ఉచితంగా అందించే దిశగా మారుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు పూనుకునే వరకు యువజన విద్యార్థులు మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏ.ఐ.ఎఫ్. డి.వై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ... అమరజీవి కామ్రేడ్ ఓంకార్ ప్రజలకు రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు అందాలని చట్టసభలలో తన గొంతు వినిపించారని అన్నారు. ఆయన శతజయంతి వార్షికోత్సవంలో భాగంగా ప్రజలకు సంబంధించి ఓంకార్ గారు ప్రతిపాదించిన అనేక అంశాలను నేటి ప్రభుత్వాల ముందుకు ఉంచడానికి యువజన,విద్యార్థులు తీసుకున్న ఈ కార్యక్రమం పూర్తిగా ప్రజా కార్యక్రమమేనని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత పథకాల కన్నా ఉచిత విద్యా,వైద్యం అందించే వరకు పోరాడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఏ.ఐ.ఎఫ్.డి.వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏ.ఐ.ఎఫ్. డి.వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్,ఏ.ఐ.ఎఫ్. డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వసకుల మట్టయ్య, ఏ. ఐ.డి. ఎస్. ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నితీష్, పి. డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్, పి. డి.ఎస్. యు జార్జి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్ తదితరులు మాట్లాడి మరిన్ని సూచనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్. డి.ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి కాశి, సహాయ కార్యదర్శి,జబ్బర్ నాయక్ వి భరత్,ఏఐఎఫ్ డివై రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ దశరత్ నాయక్, ఎండి సుల్తానా బేగం,డి శ్రీనివాసులు,ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్ ఇంకా వేణుమాధవ్, జి.శివాని,రామ్మోహన్,నవీన్,పి.శ్యాంసుందర్,వెంకటేష్, ఆశీర్వాదం,కార్తీక్,మల్లేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దొరలను ఎదిరించిన వీరనారి, అగ్ని కణం

### చాకలి ఐలమ్మ,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, హనుమకొండలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని కళాశాల ఎన్.ఎస్.ఎస్,ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరనారి చిట్యాల ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ భూమికోసం ,భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో మండే అగ్ని కణం లా ,దొరలను ఎదిరించిన వీరనారి, అగ్ని కణం, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె ధైర్య సాహసాలను కొనియాడారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ. కవిత మాట్లాడుతూ విసునూరు దొర రామచంద్రారెడ్డి అరాచకాలను, దేశ్ ముఖ్ ల అక్రమాలను, రజాకార్ల దాష్టీకాన్ని ఎదిరించి భూమి కోసం జరిగిన పోరాటంలో , సాయుధపోరాటంలో శివంగిలా, మండే కొలిమిలా చాకలి ఐలమ్మ పోరాటం చేసిందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని,కళాశాల అధ్యాపకులు ఎస్.మధు,డా.పి.అరుణ, డా.యుగంధర్,జ్యోతి వీరనారి చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను కొనియాడుతూ ఉపన్యసించారు.కార్యక్రమంలో వివిధ విభాగాల దాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఐ.ఈ. ఈ.ఈ డేటాబేస్‌పై శిక్షణ కార్యక్రమం



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో, ప్రముఖ అంతర్జాతీయ సాంకేతిక సంస్థ "ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐ.ఈ.ఈ.ఈ)" వారి డేటాబేస్ ఉపయోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగంలోని సెమినార్ హాల్‌లో జరిగినది. ఈ సందర్భంగా, కేంద్ర గ్రంథాలయ మెంబర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ బి. రాధికా రాణి మాట్లాడుతూ, ఈ డిజిటల్ శిక్షణ పరిశోధకులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఐ.ఈ.ఈ.ఈ,వారి వెబ్‌సైట్ [ieeexplore.ieee.org](https://ieeexplore.ieee.org)లో ఉన్న దాదాపు 6 మిలియన్ల శాస్త్రీయ పత్రాలు, జర్నల్స్, కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ లాంటి విలువైన సమాచారం పరిశోధన అవసరాలకు అనుగుణంగా లభ్యమవుతుందని వివరించారు. ఈ శిక్షణలో, పరిశోధనలో నూతన అంశాలను ఎలా పరిశీలించాలో, నాలెడ్జ్ షేరింగ్, సహకార అవకాశాలు ఎలా పొందాలో, ముఖ్యాంశాలపై అవగాహన ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. ప్రత్యేకంగా ఐ.ఈ.ఈ. ఈ,శిక్షకుడు శ్రీనివాస్ ఈ విషయాలపై సమగ్రంగా అవగాహన ఇచ్చారు. ఈ శిక్షణలో సుమారు 100 మంది పాల్గొని, ఐ.ఈ.ఈ.ఈ డేటాబేస్‌ను తమ పరిశోధనలకు ఎలా వినియోగించుకోవాలో బోధన పొందారు. కే.యూ వెబ్‌సైట్‌లో "ఓ.ఎన్. ఓ.ఎస్ డేటాబేస్" ను ఎలా యాక్సెస్ చేయాలో కూడా డా. బి. రాధికా రాణి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల నుండి పలు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య జే. కృష్ణవేణి, డాక్టర్ కే. భిక్షాలు, డాక్టర్ ఆర్. భారవి శర్మ, డాక్టర్ ఎల్.పి. రాజ్‌కుమార్, డాక్టర్ సుమలత, డాక్టర్ రాధిక, డాక్టర్ షాయదా, డాక్టర్ ఇజాక్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# వీర నారీ చాకలి ఐలమ్మకు ఘన నివాళులు





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వీరనారీ చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ న్యూ శాయంపేట కూడలి సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, బస్వరాజ్ కుమార్, చీకటి శారద ఆనంద్, మాచిదేవ ట్రస్ట్ మధు చందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల భిక్షపతి, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాలుడి వైద్యం కోసం సాయం అందించిన పోలీసులు



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హసన్పర్తి మండలం జయగిరి ప్రాంతానికి చెందిన రాజేష్ - మమత దంపతుల కుమారుడు రిత్విక్ కు డెంగ్యూ జ్వరం రావడంతో పాటు నిరుపేదలైన వీరు చికిత్స చెల్లించేందుకు ఆర్థిక స్తోమత లేదని సామాజిక మాధ్యమాలలో ప్రచారం కావడంతో స్పందించిన వరంగల్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పోలీస్ సిబ్బంది 28,416/- రూపాయల ఆర్థిక సాయాన్ని బాలుడి తల్లిదండ్రులకు అందించి పోలీసులు మనసున్న మారాజులని మరోసారి నిరూపించారు.

## లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీకి విజయవంతం చేసిన కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీలు కాదని తెల్లం వెంకట్రావు మరియు సోయం బాపూరావు చేస్తున్నటువంటి ఆరోపణల పైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో లిలంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీనిలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కాకతీయ యూనివర్సిటీ గిరిజన నాయకుడు లితిరుపతి నాయక్‌లి ఆధ్వర్యంలో లంబాడి విద్యార్థులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో తమ ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ఆదివాసీ నాయకులు ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నాడు. తెలంగాణలో లంబాడీలను రాజ్యాంగబద్ధంగానే ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని కొందరు కావాలని రాజకీయ పబ్బం గడపడానికే సోదరులైన ఆదివాసులకు గిరిజనులకు మధ్య చిచ్చు పెడుతున్నారని ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానివేసి సరైన అవగాహనతో మాట్లాడాలని లేనిపక్షంలో తెల్ల వెంకటరావు మరియు సోయం బాపూరావు మీద దాడి తప్పదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు నాయకులు సూర్య నాయక్, యాదగిరి నాయక్, బానోత్ బాలాజీ నాయక్,బానోత్ ప్రసాద్,మాలోత్ రాంబాబు,భూక్య సంతోష్, ప్రవీణ్, సందీప్,సునీల్, చరణ్, ఆలోజీ,నవ్య ధరవత్, జానకి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఏటీఎంలో చోరీకి యత్నించిన దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు




**ఆదిలాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలో ఏటీఎం చోరీ ప్రయత్నం చేసిన దొంగను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి పంజాబ్ చౌక్‌లోని డీబీఎస్ ఏటీఎం వద్ద ఒడిశా రాష్ట్రానికి చెందిన బీప్లాబ్ కుమార్ గడ్డపారతో యంత్రాన్ని ధ్వంసం చేసి డబ్బు దోచుకోవాలని యత్నించాడు. ఈ క్రమంలో అలారం మోగడంతో భయపడి అక్కడి నుంచి పారిపోయాడు. బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బుధవారం స్థానిక ఠాకూర్ హోటల్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏటీఎంల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కుడా, దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశమై పనుల పురోగతి గురించి సమగ్రంగా తెలుసుకున్నారు. తదుపరి కలెక్టర్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు, పార్కింగ్ స్థలాలు, పరిసరాలను పరిశీలించారు.

**కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలు**

**మాఢ వీధుల పనుల్లో మరింత వేగం పెంచాలి**

**రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి**

ఉత్సవాల సమయంలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి. ఆలయం ముందు, పార్కింగ్ ప్రాంగణంలోని షాపులను పక్కకు తరలించాలని సూచించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఆర్డిఓ రాథోడ్ రమేష్, దేవాలయ ఈఓ రామల సునీత, ఏసీపీ సత్యనారాయణ, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ డా. శివ సుబ్రహ్మణ్యం, సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణ చందర్, స్రవంతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన..**

హనుమకొండలోని వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద రాబోయే బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను కూడా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ఈ నెల 12న మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలు ప్రారంభం

**ఎంఈఓ ఎస్. రాజు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా(రేగొండ) జై భీమ్ న్యూస్**



కొత్తపల్లి గోరి రేగొండ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల కోసం మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలు ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. మండల విద్యా శాఖ అధికారులు సట్కూరి రాజు, వేల్పుల ప్రభాకర్ తెలిపారు. పోటీలు కొత్తపల్లి గోరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించబడతాయి. రెండు మండలాలకు చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొననున్నారు. అండర్%-%14, అండర్%-%17 వర్గాల కోసం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. పాల్గొనదలచిన విద్యార్థులు ఈనెల 12వ తేదీ ఉదయం కొత్తపల్లి గోరి హై స్కూల్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంఈఓ ఎస్. రాజు సూచించారు.

## పారదర్శకంగా జిపివోల కౌన్సిలింగ్

**123 క్లస్టర్లకు 125 మంది జిపిఓల కేటాయింపు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్ల (జిపివోలు) కౌన్సిలింగ్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని 123 క్లస్టర్లకు జిపివోల కేటాయింపు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. మొత్తం 128 మంది ఉత్తీర్ణులలో 125 మంది కౌన్సిలింగ్‌లో పాల్గొన్నారు, ముగ్గురు విముఖత వ్యక్తం చేశారు. పారదర్శకత కోసం ఈ మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీతో నమోదు చేశారు. చివరికి 123 క్లస్టర్లకు 125 మంది జిపివోలు కేటాయింపు పూర్తి చేశారు. ఈ కార్యక్రమం జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ఆధ్వర్యంలో జరిగింది. డిఆర్ఓ వై.వి. గణేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీశంకర్, కార్యాలయ సూపరింటెండెంట్‌లు నాగరాజు, ప్రవీణ్‌కుమార్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో గళమెత్తిన ఓబిసి మహిళ లోకం

**హనుమకొండ జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హనుమకొండలోని హరిత కాకతీయ ప్రాంగణం బుధవారం మహిళా నినాదాలతో మార్మోగింది. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్య దీప్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఓబీసీ ఆధ్వర్యంలోని బీసీ మహిళా చైతన్య సదస్సు ఉత్సాహంగా జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ హాజరయ్యారు. అధ్యక్షతన ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి. విజయలక్ష్మి ప్రత్యేక అతిథి ఓబీసీ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్. జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమై, మహిళలు, విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. కళాకారులు ఆటపాటలతో ఐలమ్మ పోరాట పటిమను గుర్తు చేశారు. మహిళలు ఐలమ్మ జీవిత చరిత్రపై ప్రేరణాత్మక ఉపన్యాసాలు ఇచ్చారు.

**ఐలమ్మ స్ఫూర్తి – బీసీ మహిళా చైతన్యానికి దారిదీపం..**

ముఖ్య అతిథి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం ఐలమ్మ పోరాడింది. ఆమె పోరాట చరిత్ర రాబోయే తరాలకు తెలిసి ఉండాలి అని అన్నారు. మలిదశ తెలంగాణ పోరాటంలో త్యాగాలు చేసిన 1200 మందిలో 80% శాతం మంది బీసీలేనని గుర్తు చేశారు. బీసీలకు సరైన గుర్తింపు, అవకాశాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రకారం మహిళా ప్రతినిధిత్వం పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 51 మహిళా సీట్లలో కనీసం 26 సీట్లు బీసీ మహిళలు గెలుచుకునేలా చైతన్యం కలగాలి అని పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగాలు, ఎమ్మెల్యే సీట్లు సాధించే దిశగా పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చీకటి శారద, బైరి లక్ష్మి, రావుల కోమల, విజయశ్రీ, దాసోజు లలిత, డాక్టర్ నాగవాణి, డాక్టర్ రమ, అరుణ, లక్ష్మి, ఓబీసీ నాయకులు అరవింద్ స్వామి, ఎమ్.ఎన్. మూర్తి, వేణుమాధవ్, సరిత, మౌనిక, భవాని, సరస్వతి, పద్మజ, ప్రవళిక, శ్రావణి, షైన్, పల్లవి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లు





**విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం.రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీ**

**వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేత**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని... విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు. అటువంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# రైతులు, గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా అత్యవసరంగా మరమ్మత్తులు పూర్తి చేసి నీటి సరఫరా సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి





**జై భీమ్ న్యూస్ వరంగల్**

యూరియ విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు, మాయమాటలకు వినవద్దు.. బండవుతాపురం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తెగిపోయిన కట్ట కాలువను నేడు క్షేత్రస్థాయిలో నాయకులు.. కార్యకర్తలతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండవుతాపురం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తెగిపోయిన కట్ట కాలువను నేడు క్షేత్రస్థాయిలో నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజులి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఇరిగేషన్ శాఖ అధికారులు కాలువ పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. రైతులు, గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా అత్యవసరంగా మరమ్మత్తులు పూర్తి చేసి నీటి సరఫరా సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కొనారెడ్డి చెరువుని నింపి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం.ఎమ్మెల్యే నాగరాజు కోణాచలం నుండి వర్ధన్నపేట కొనారెడ్డి చెరువు కి వచ్చే కట్టుకలువ కు శాశ్వత మరమ్మతులు చేపిస్తా.యూరియ విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు.గత ప్రభుత్వం చేరువులపై కమిషన్లు దండుకుంది తప్ప చెరువుల పునరుద్ధరణ చెయ్యలేదు.వర్ధన్నపేట లోనే అతి పెద్ద చెరువు కొనారెడ్డి చెరువు ఈ చెరువు కి 2000 వరకు ఆయకట్టు ఉంది కట్టుకాల్వ తెగడం వల్ల స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి రావడంతో వెంటనే అధికారులతో కలిసి కట్టుకాల్వ తెగిన ప్రదేశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో శాశ్వత మరమ్మత్తులు చేపించి బండౌతపురం గ్రామ రైతులకు సైతం పొలాలవద్దకు వెళ్లేందుకు బ్రిడ్జి మార్గాన్ని ఏర్పాటు చేపిస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు కి రైతులు ధన్యవాదాలు తెలిపారు.రైతులెవ్వరు యూరియ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో ఇతర దేశాలనుండి కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసుకునే సమయానికి చేయకపోవడం వల్ల యూరియ దొరకక రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరైన సమయంలో స్పందించి యూరియ ను రైతులకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు త్వరగా మొదలు పెట్టాలి




హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
హసన్ పర్తి టిటిడిసిలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా మొదలు పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కార్యాలయ సమీపంలోని టీటీడీసీ ప్రాంగణంలో రూ. 5కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు మొదలుపెట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం పురోగతిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు, నిర్మాణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు అనే వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో మట్టి పనులను పూర్తిచేసి పునాది పనులను ప్రారంభిస్తామని ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. భవన నిర్మాణ ప్లానింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని అన్నారు. సకాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసరావు, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో 14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత!




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

శంషాబాద్ విమానాశ్రయం భద్రతా అధికారులు మరోసారి పెద్ద ఎత్తున గంజాయి పట్టివేతలో విజయాన్ని సాధించారు. బుధవారం బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడు వద్ద నుంచి 13.9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని అంచనా విలువ రూ.14 కోట్లుగా అధికారులు తెలిపారు. నిందితుడిని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ రిజ్వీగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**నిపుణుల ఆందోళన..**

డ్రగ్స్, గంజాయి రవాణాను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసినప్పటికీ, తరచూ పెద్ద ఎత్తున గంజాయి, డ్రగ్స్ దందాలు వెలుగుచూడడం ఆందోళన కలిగిస్తోందని నిపుణులు పేర్కొన్నారు. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్‌లో రూ.12 వేల కోట్ల డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం, రాష్ట్రంలో డ్రగ్స్ వ్యాపారం తీవ్రతను చాటుతుందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

## 48 గంటల్లోనే హత్య కేసు ఛేదన

నిందితులను అరెస్ట్ చేసిన ములుగు పోలీసులు




**ములుగు జిల్లా, జై భీమ్ న్యూస్**

దుర్గం సూరయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు అశోక్ మద్యపానం, ఆన్‌లైన్ బెట్టింగ్, జూదాలకు బానిసై అప్పుల పాలయ్యాడు. తన వాటా భూమిని అమ్మి తరచూ తల్లిదండ్రులను డబ్బుల కోసం బెదిరించేవాడు. తరచూ జరిగే గొడవల కారణంగా తండ్రి సూరయ్య, పెద్ద అన్న సంపత్, మామయ్య సాంబయ్య కలిసి "ఇకపై గొడవ చేస్తే చంపేయాలి" అని నిర్ణయించారు.

**హత్య విధానం..**

ఈ నెల 7న సాయంత్రం అశోక్ మత్తులో ఇంటికి వచ్చి తండ్రిని తిట్టి "ఈరోజే చంపేస్తా" అని బెదిరించాడు. అప్పుడు సాంబయ్య తాడుతో మెడ చుట్టి గుంజగా, సూరయ్య కాళ్లు పట్టుకున్నాడు. సంపత్ తాడును బిగించి అశోక్‌ను హతమార్చాడు. అనంతరం మృతదేహాన్ని కారు డిక్కీలో వేసి, డ్రైవర్ తీగల రమేశ్ సహాయంతో ఇంటి రేకుల షెడ్ కింద బల్లపై ఉంచారు. పోలీసులు కేసు నమోదు అయిన 48 గంటల్లోనే నిందితులను గుర్తించి పట్టుకున్నారు. ఒక కాంగ్రెస్ నాయకుడి సలహాతో నిందితులు సీఐ ములుగు ముందు లొంగిపోయారు. వారి వద్ద నుండి 3 సెల్‌ఫోన్లు, 1 కారు, 1 ద్విచక్రవాహనం, 1 తాడు స్వాధీనం చేసుకున్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల సమస్యలపై బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. పత్రికారంగం ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభం. జర్నలిస్టుల క్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించిన అంశాలు.. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పాలసీలో మార్పులు.. జర్నలిస్ట్ హెల్త్ పాలసీ అమలు, వైద్య సదుపాయాల విస్తరణ. ప్రతి సంవత్సరం ఇవ్వబడే జర్నలిస్టుల అవార్డులలో పారదర్శకత. జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీ నివేదిక. జిల్లా, మండల స్థాయి జర్నలిస్టుల సమస్యలు, క్షేమ పథకాల అమలు. మంత్రి ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థిక శాఖల అధికారులతో త్వరలో మరో సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను సేకరించి, అమలు చేయగల పరిష్కారాలను త్వరలో ప్రకటిస్తామని భరోసా ఇచ్చారు.

## గోదావరి పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

గోదావరి పుష్కరాల కోసం జిల్లా పరిపాలన ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం లక్షెట్టిపేట పట్టణ శివారులోని గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, తహసీల్దార్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి

ప్రొఫెసర్ బి. చంద్రమౌళి


**వరంగల్ జై భీమ్ న్యూస్**




అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా, పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాకతీయ ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శ్రావణ కుమారి "డిజిటల్ లీటరసీ ఎస్సెంటిల్స్ %టశీతీ% ఎఫెక్టివ్ నావిగేషన్ " అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ %-% ఆధునిక సమాజంలో సమాచార సేకరణ, డిజిటల్ సౌకర్యాల వినియోగమే నిజమైన డిజిటల్ లిటరసీ అని వివరించారు. విద్యార్థులు డిజిటల్ వనరులను సరిగ్గా వినియోగించుకోవడం ద్వారా విద్యలో, పరిశోధనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అన్ని గ్రూపుల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రశ్నోత్తరాల సెషన్లలో విద్యార్థుల ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్ సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ: విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను జాగ్రత్తగా, బాధ్యతతో వినియోగించుకోవాలి అని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని మాట్లాడుతూ %-% విద్యార్థులకు అత్యంత అవసరమైన అంశాన్ని ఎంచుకొని ఉపన్యాసం ఏర్పాటు చేసినందుకు ఆంగ్ల విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి పి.డి. సుజాత, డా. సువర్ణ, టి. రమేష్ కుమార్, పి. రాంరెడ్డి, కె. శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో కలిసి రిసోర్స్ పర్సన్‌ను సత్కరించారు.

## తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక. భూస్వాముల దోపిడీకి ఎదురు నిలిచి, పీడిత వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ అణగారిన వర్గాల స్వాభిమానానికి ప్రతిరూపం. అన్యాయాన్ని, దౌర్జన్యాన్ని ఎదుర్కొన్న ధైర్యవనిత. తెలంగాణ సమాజం ఐలమ్మను ఎల్లప్పుడూ గౌరవంతో స్మరించుకుంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నాయీముద్దీన్, హరి రమాదేవి, రఘు, యాదగిరి, మూటిక రాజు, కోటేశ్వర్ రావు, జానకి రాములు, దేవమ్మ, శ్రీకాంత్ చారి, మహేష్, వీరస్వామి, అఫ్జల్, ఖలీల్, రాజ్ కుమార్, కోటి లింగం, శ్రీధర్ రావు, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో అక్రమ గంజాయి మొక్కల పట్టివేత



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

వాంకిడి పోలీసులు అక్రమ గంజాయి సాగుపై కఠిన చర్యలు చేపట్టారు. బుధవారం పోలీసులు నిర్వహించిన దాడిలో ఆర్లీ, పెరకవాడ గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తుల పంట పొలాల్లో 19 గంజాయి మొక్కలు లభించాయి. పోలీసులు మొక్కలను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## నయనతారకు నోటీసులు పంపిన మద్రాస్ హైకోర్టు

ప్రముఖ సినీ నటి, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు పొందిన నయనతార న్యాయపరమైన చిక్కుల్లో పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' అనే డాక్యుమెంటరీ తాజా వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ డాక్యుమెంటరీలో తమ సినిమాలకు చెందిన క్లిప్పులను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఇద్దరు నిర్మాతలు కోర్టును ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ఈ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాకు సంబంధించిన కొన్ని క్లిప్పులను, 'నాన్ రౌడీ ధాన్' చిత్రానికి చెందిన తెర వెనుక ఫుటేజీని తమ అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఆయా చిత్రాల నిర్మాతలు ఆరోపిస్తున్నారు. ఇది కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు. దీంతో 'చంద్రముఖి' నిర్మాత ఏపీ ఇంటర్నేషనల్, 'నాన్ రౌడీ ధాన్' నిర్మాత అయిన నటుడు ధనుష్‌కు చెందిన నిర్మాణ సంస్థ కలిసి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, నయనతారతో పాటు ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై అక్టోబర్ 6వ తేదీలోగా తమ వివరణ సమర్పించాలని ఆదేశించింది.

# అక్రమంగా ఇసుక రవాణా - ఇద్దరు వ్యక్తులు అరెస్ట్, ట్రాక్టర్ స్వాధీనం

**ఇన్స్పెక్టర్ కిషన్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో పోలీసులు పహారా డ్యూటీలో ఉండగా, 9.25 గంటల ప్రాంతంలో అనుమానాస్పదంగా ఇసుకతో నిండిన ఒక ట్రాక్టర్ టీఎస్ 27 టీ 5297 ను ఆపి తనిఖీ చేశారు. వారిని పోలీసులు విచారించగా, వారు సరైన అనుమతులు లేకుండా వర్ధన్నపేట మండలంలోని నందనం గ్రామం వద్ద అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తున్నట్లు బయటపడింది. పోలీసులు ఇసుకను, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్ తెలిపారు.

# జడ్చర్ల ఆర్‌ఆర్‌ఆర్‌లో పొలం పోతే.. నేను చచ్చిపోతా!



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం చిన్న రేవల్లి గ్రామానికి చెందిన రైతులు భయాందోళనల్లో మునిగిపోయారు. రాబోయే రోజుల్లో నిర్మించనున్న ఆర్‌ఆర్‌ఆర్ (రెజినల్ రింగ్ రోడ్) ప్రాజెక్ట్ కోసం తమ పండుగ పొలాలను స్వాధీనం చేసుకుంటున్నారని తెలిసి, బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ మాకు జీవనాధారం వ్యవసాయమే. మా పసిడి మట్టిలో పంటలు పండిస్తూ ఇన్నాళ్లు కుటుంబాలను పోషించుకున్నాం. ఈ భూములు పోతే మాకేం మిగులుతాయి? పొలం లేకపోతే పూట గడవదు. రోడ్డును వేరే మార్గంలో వేయండి. మా గుండెల్లో రక్తం వదిలినా పొలం వదలము. భూమి పోతే మేము బ్రతకాలేం, చచ్చిపోతాం" అని కన్నీటి గళంతో విన్నవించారు. మహిళా రైతులు కూడా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "పొలంలో పని చేయడమే మా బతుకు. పొలం పోతే రొట్టెపోటు ఆగిపోతుంది. ప్రభుత్వం రైతు బతుకులు బలిపశువులా చేయకూడదు" అని వేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం 40 ఏళ్లుగా సాగు చేస్తున్న పంటచేలు కోల్పోతామన్న ఆందోళనతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. "భూమిని కోల్పోయి మట్టిలో కలిసిపోయిన రైతుల కథలు ఎన్నో చూశాం. మమ్మల్ని కూడా అదే పరిస్థితి రాకుండా కాపాడండి" అని విన్నవించారు.

# నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాయితీలు ఉండవు

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు డ్రైవర్లు పట్టుబడగా, వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ప్రతి ఒక్కరికి రూ. 1,000/- జరిమానా విధించారు. అలాగే, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 22 మంది డ్రైవర్లకు మొత్తం రూ. 25,100/- జరిమానా విధించబడింది. మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు పెరుగుతాయని, ప్రాణనష్టం సంభవించే అవకాశాలు అధికమని అధికారులు హెచ్చరించారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాయితీలు ఉండవు. లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి రహదారులపై ప్రమాదాలకు కారణమవుతాయి. డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్‌ను ఖచ్చితంగా పాటించాలి" అని పిలుపునిచ్చారు. అలాగే, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లను కొనసాగిస్తూ, ప్రజల ప్రాణ భద్రతే తమ ప్రాధాన్యం అని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# తండ్రి అయిన వరుణ్ తేజ్...

**మగ బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య..**
**ఆసుపత్రికి వెళ్లిన మెగాస్టార్**
**కొణిదెల కుటుంబంలోకి కొత్త వారసుడు**
**వరుణ్ తేజ్, లావణ్య దంపతులకు మగబిడ్డ జననం**
**హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో ప్రసవించిన లావణ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రముఖ నటుడు వరుణ్ తేజ్, ఆయన సతీమణి, నటి లావణ్య త్రిపాఠి తల్లిదండ్రులయ్యారు. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ వార్త తెలియగానే మెగా అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. విషయం తెలిసిన వెంటనే మెగాస్టార్ చిరంజీవి తన కొత్త చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' షూటింగ్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వరుణ్ తేజ్, లావణ్యలను కలిసి తన అభినందనలు, ఆశీస్సులు అందజేశారు. కుటుంబంలోకి కొత్త సభ్యుడి రాక పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వరుణ్, లావణ్యల ప్రేమ వివాహం గతేడాది జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు తమ కుటుంబంలోకి చిన్నారి అడుగుపెట్టడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ శుభవార్తతో కొణిదెల కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రాణాలు పోతున్నా.. ఫోన్ చూస్తున్న తహసీల్దార్!

**మహబూబ్‌నగర్, జైభీమ్ న్యూస్**



రైతు జీవితం ౹ కష్టాలు, కన్నీళ్లు, అప్పులు, నిరాశల సమాహారం. పండించిన పంటకు రేటు రాక, అప్పు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. ఇలాంటి సమయంలో ప్రజల బాధలను విని, పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వ అధికారులు గుండె బరువును తట్టుకోలేక ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న పౌరులను చూసి కూడా మొహం ఎత్తకుండా ఫోన్‌లో మునిగిపోవడం ౹ ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, మానవత్వంపై నేరం!

**మానవత్వం కోల్పోయిన అధికారి..**

మహబూబ్‌నగర్ జిల్లాలో మిడ్జిల్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఘటన దీనికే నిదర్శనం. తన భూమిని ఇతరులు అక్రమంగా కబ్జా చేశారని బాధితుడు గోడు వెళ్ళబోసుకున్నాడు. న్యాయం జరగకపోవడంతో మనస్తాపానికి గురై పురుగుమందు తాగబోతున్నప్పటికీ, అక్కడే కూర్చున్న తహసీల్దార్ సోంబేరి పులిరాజు మాత్రం ఫోన్‌లోనే మునిగిపోయాడు. ఇది ఏ రకమైన నిర్లక్ష్యం? ఇది అధికార ధర్మమా?

**సోషల్ మీడియాలో ప్రజల ఆగ్రహం..**

వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ఏం మనుషులురా సామీ%ొ% ప్రజలు ప్రాణాలు తీసుకుంటుంటే, అధికారులు ఫోన్‌లలో మునిగిపోతే ఎవరికి చెప్పుకోవాలి?" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ పౌరుడి కష్టాలు ఈ స్థాయిలో పట్టించుకోబడకపోతే ప్రభుత్వ వ్యవస్థల మీద నమ్మకం ఎలా పెరుగుతుంది?

**ప్రజల గళం,. చర్యలు తీసుకోండి!**

గ్రామస్థులు, రైతు సంఘాలు మరియు సామాజిక కార్యకర్తలు ఏకవాక్యంగా చెబుతున్నారు ౹ "ఇలాంటి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. లేకపోతే ఇది మరొకరికి కూడా దారితీస్తుంది. ప్రజల గౌరవం, ప్రాణాలు కాపాడని అధికారులకి ఈ వ్యవస్థలో స్థానం లేదు."

**ప్రభుత్వం ఎప్పుడు మేలుకుంటుంది?**

ఒకవైపు "రైతే దేశానికి అన్నదాత" అని చెప్పుకుంటూ, మరోవైపు రైతుల బాధను లెక్కచేయని అధికారులను వదిలేస్తే, ఇది ప్రజాస్వామ్యానికి అవమానం అవుతుంది. కేవలం వైరల్ వీడియోలతో ఆగ్రహం వ్యక్తం చేయడం సరిపోదు. ప్రభుత్వమే వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు న్యాయం కోసం ప్రాణాలు పణంగా పెట్టుకుంటున్న వేళ, ప్రజల రక్షణ బాధ్యత వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చూపడం దురదృష్టకరం. ఈ ఘటన ఒక్క అధికారి తప్పిదం కాదుబీ ఇది ప్రభుత్వ యంత్రాంగం ఎంత విస్మరించిందో చూపించే అద్దం. ఇప్పుడు ప్రశ్న ౹ ప్రజలు ప్రాణాల కోసం కేకలు వేస్తుంటే%ొ% ప్రభుత్వం ఎప్పుడు వినిపిస్తుంది.

# గుంటూరులో పల్లె వీరుల మహోత్సవం

**దళిత వీర్ అవార్డు గ్రహీత మీ చుంచు రాజేందర్**



**గుంటూరు జైభీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో డిబిఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో చుండూరు దళిత పల్లె వీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ 34వ వర్ధంతి సందర్భంగా పల్లె వీరుల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీ చుంచు రాజేందర్ కి "దళిత వీర్ అవార్డు" ప్రదానం చేశారు.

**అవార్డు ప్రదానం చేసిన ప్రముఖులు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ కుమారన్న, డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకరన్న వీరి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ మహోత్సవ ప్రత్యేకతలో చుండూరు దళిత పల్లె వీరుడి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, సమాజంలో దళితుల హక్కులు, గౌరవం కోసం కొనసాగుతున్న పోరాటానికి ఈ మహోత్సవం వేదికైంది.

# నందమూరి బాలకృష్ణకు అనారోగ్యం

**'సూపర్ సిక్స్... సూపర్ హిట్' కార్యక్రమానికి హాజరుకాని బాలకృష్ణ**
**అనారోగ్యం కారణంగా బాలయ్య రాలేదని వెల్లడించిన పయ్యావుల కేశవ్**
**అనారోగ్యం వివరాలను వెల్లడించని కేశవ్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ప్రముఖ సినీ నటుడు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయాన్ని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్... సూపర్ హిట్' సభలో పయ్యావుల మాట్లాడుతూ... ఈ సభకు నారా లోకేశ్, బాలకృష్ణ ఇద్దరూ హాజరుకావాల్సి ఉందని ఆయన చెప్పారు. అనారోగ్యం కారణంగా బాలయ్య ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. అయితే, బాలయ్యకు ఏమైంది? అనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. మరోవైపు, నేపాల్ లో చిక్కుకుపోయిన తెలుగువారిని సురక్షితంగా రప్పించే పనుల్లో లోకేశ్ నిమగ్నమై ఉన్నారని... సచివాలయం నుంచి నేపాల్ లోని పరిస్థితిని ఆయన మానిటర్ చేస్తున్నారని తెలిపారు. ఈ కారణంగా ఈ కార్యక్రమానికి లోకేశ్ హాజరుకాలేకపోయారని చెప్పారు.

# రూ.25 లక్షలతో ఓలా ట్యాక్సీ డ్రైవర్ పరారు

**హైద్రాబాద్ జైభీమ్ న్యూస్**




రాజధాని హైదరాబాద్లో దుమ్మురేపిన ఘటన. నగరంలో ఓ ఓలా ట్యాక్సీ డ్రైవర్ రూ. 25 లక్షల నగదుతో పరారైన సంఘటన బుధవారం వెలుగుచూసింది. సికింద్రాబాద్ నుంచి బాలానగర్‌కు సిటీ యూనియన్ బ్యాంకు సిబ్బంది రూ. 25 లక్షల నగదును తరలించడానికి ఓలా ట్యాక్సీ బుక్ చేసుకున్నారు. నగదు పెట్టెను కారులో ఉంచి బాలానగర్‌కు చేరుకున్నారు. అయితే, సిబ్బంది ముందుగా కారు దిగిపోయి, డబ్బుల పెట్టె తీసుకోకముందే ట్యాక్సీ డ్రైవర్ కారు వేగంగా తీసుకెళ్లి పరారయ్యాడు. ఆకస్మాత్తుగా ఏం జరిగిందో అర్థం కాకపోయినా, వెంటనే తేరుకున్న బ్యాంకు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ ట్యాక్సీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. నగరమంతటా అలర్ట్ జారీ చేసి, సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. ప్రజల్లో ఈ ఘటన కలకలం రేపింది. "ప్రైవేట్ క్యాబ్ సర్వీసులలో భద్రతా చర్యలు ఎంత వరకు ఉన్నాయి? బ్యాంకులు ఇంత పెద్ద మొత్తంలో డబ్బు తరలింపుకు ప్రత్యేక భద్రతా వాహనాలను వాడకపోవడానికి కారణం ఏమిటి?" అన్న ప్రశ్నలు లేవుతున్నాయి. రూ. 25 లక్షలతో పరారైన డ్రైవర్ ఎక్కడ ఉన్నాడు? పోలీసులు అతడిని ఎప్పుడు పట్టుకుంటారు? అన్నది ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఆర్మీ చీఫ్ ప్రసంగం సమయంలో వెనుక హిందూ రాజు ఫొటో.. నేపాల్‌లో కొత్త చర్చ

**నేపాల్, జై భీమ్ న్యూస్**

రాజకీయ సంక్షోభంతో అట్టుడుకుతున్న నేపాల్‌లో శాంతి కోసం ఆ దేశ ఆర్మీ చీఫ్ ఇచ్చిన పిలుపు కొత్త చర్చకు దారితీసింది. అయితే, ఆయన చేసిన ప్రసంగం కన్నా, ఆయన వెనుక కనిపించిన ఒక చిత్రపటమే ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు కారణమైంది. ఇది ఓ కీలక రాజకీయ సంకేతమనే ఊహాగానాలు మొదలయ్యాయి.

నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ మంగళవారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే, ఆయన ప్రసంగిస్తున్నప్పుడు వెనుక గోడపై ఆధునిక నేపాల్ వ్యవస్థాపకుడు, 18వ శతాబ్దానికి చెందిన హిందూ రాజు పృథ్వీ నారాయణ్ షా చిత్రపటం కనిపించింది. ఈ ఒక్క దృశ్యం సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపింది.

ఈ చిత్రపటాన్ని ప్రదర్శించడం వెనుక ఏదైనా నిర్దిష్ట సందేశం ఉందా? అనే కోణంలో విశ్లేషణలు మొదలయ్యాయి. కొందరు దీనిని "ఒక పెద్ద ముందడుగు" అని అభివర్ణించగా, మరికొందరు "ఇది అతిపెద్ద రాజకీయ సంకేతం" అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలపై అవినీతి, బంధుప్రీతి ఆరోపణలతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్న తరుణంలో, మళ్లీ రాచరిక పాలన రావాలనే వాదనలు ఈ ఏడాది మొదట్లో బలంగా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ప్రసంగంలో రాజు ఫొటో కనిపించడం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది.

నేపాల్ ఆధునిక చరిత్రలో ఎక్కువ కాలం షా వంశీయుల రాచరిక పాలనలోనే ఉంది. ప్రపంచంలో చివరి హిందూ రాజ్యంగా ఉన్న నేపాల్‌లో, 2008లో మావోయిస్టుల తిరుగుబాటు తర్వాత రాచరికం రద్దయింది. అప్పటి రాజు జ్ఞానేంద్ర షా పదవిని కోల్పోయారు. గత 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలు మారడంతో దేశంలో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. ఇటీవల ప్రధాని కేపీ శర్మ ఓలీ ప్రభుత్వంపై జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారి 20 మంది మరణించారు. ఈ గందరగోళ పరిస్థితుల్లోనే ఆర్మీ చీఫ్ ప్రసంగం, దాని వెనుక ఉన్న చిత్రపటం ప్రాధాన్యత సంతరించుకుంది.